REGD. No. H 18 విడిప్రతి 0–25 పై. 6–10–67 శుక్రవారం

కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు

రెడ్డి అండ్ రెడ్డి
ట్రంకురోడ్డు – నెల్లూరు
ఫోన్: 666

కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు కాల్ గ్యాన్‌స్టాలు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 40

Beautiful Ready Made Dresses for Festival Occasions

Phone No. 444.

CITY DRESS HOME
NELLORE.

# మంత్రివర్గం–

## కూడికలు – తీసివేతలు

## నారాయణరెడ్డిగారి మంత్రిత్వంపట్ల ముఖ్యమంత్రి అంత సంతుష్టులుకారా?

(మా హైదరాబాదు విలేఖరి)

"ఏ. సి." నిర్యాణంతో మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి మళ్లీబయల్దేరింది. ముఖ్యమంత్రి ఈవిషయానికి తెరవేసారు, "అక్టోబరు 4న ఢిల్లీవెళ్తున్నానుగా" అని కొత్తమంత్రుల విషయమేమిటని విలేఖరు లడిగిన ప్రశ్నకు సమాధానంగాచెప్పి.

నాల్గవతేదీన ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్తున్నారు. అక్కడ కృష్ణా గోదావరీ జలాల గూర్చి మహారాష్ట్ర, మైసూరు ముఖ్యమంత్రులతో ప్రధాని జరిపే చర్చల్లో పాల్గొంటారు. ఆయనతో రివెన్యూమంత్రి బి.వి. రాజుగారుకూడా వెళ్తున్నారు. మళ్లీ అక్టోబరు 7 నాటికిగాని తిరిగిరారు. ఆ సందర్భంలోనే మంత్రివర్గ విస్తరణగూర్చి ప్రధానితో సలహా సంప్రదింపులు చేస్తారని తెలుస్తున్నది. 'ఏ. సి.' నిర్యాణం కారణంగానే మంత్రివర్గ విస్తరణ జరుగు



ఈసారి స్త్రీలల్లోకూడా ఎవరికో ఒకరికి స్థానం లభించవచ్చుననీ, మాడుగుల నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి రమాకుమారికే అవకాశాలున్నాయనీ చెబుతున్నారు. ఈమె నియామకం జరిగితే విశాఖజిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యంతోపాటు ఒక యువతిమంత్రి అవుతారు.

రుద్రరాజు రామలింగరాజు, వెనిగళ్ల సత్యనారాయణరావులాంటి కొత్తమంత్రుల విషయంలో అదివరకు కొంత సందేహ ముండేది కాని వీరుతయులుకూడా తమ విధినిర్వహణలో అత్యంత శ్రద్ధాసక్తులు ప్రదర్శించి ముఖ్యమంత్రి మన్ననలకు పాత్రులయారని వినికిడి. కనుక వీరివిషయంలో ఎలాంటిమార్పు ఉండకపోవచ్చును. శీలం సిద్దారెడ్డి, విజయభాస్కరరెడ్డిగారలు మొట్ట మొదటగా పరిపాలనాబాధ్యతలనువహించి నప్పటికీ, వీరి ఉత్సాహదీక్ష ముఖ్యమంత్రికి అదివరకే అవగాహనమైనటువంటి సుగుణాలు. ఇకమిగిలింది కె. వి. నారాయణ రెడ్డిగారు. వీరివిషయంలో ముఖ్యమంత్రి అంతగా సంతృప్తులుగాలేరనీ, అందువల్ల ఆయనవిషయంలో కొంత మార్పు జరుగుతుందనీ చెబుతున్నారు. నారాయణరెడ్డి గారు ప్రస్తుతం ఐరోపా పర్యటనలో వున్నారు.

## సంజీవయ్యకు కేంద్రంలో మంత్రిత్వం– చెన్నారెడ్డివిషయం ఏమవుతుంది?

తుందనడానికి వీల్లేదు. అలాఅయితే తప్పకుండా అసంతృప్తివర్గానికి చెందినవారినే తీసుకోవలసివుంటుంది. ఒకవేళ అలా చేసినా, వారిలో తనకు నమ్మకమున్న వారినే ఆయన ఎంపిక చేయవచ్చును. పైగా ఇంతవరకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేని కృష్ణా, విశాఖ, శ్రీకాకుళం, నిజామాబాదువంటి జిల్లాలకు ప్రాతినిధ్యం లభ్యంకావచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఏమైనా ఈసారి ఎవరిని మంత్రులుగా నియమించినా కేవలం యోగ్యతార్హతల నాధారంగానే చేస్తారని భావించవచ్చును. ఇందుకు కారణం రాజకీయంగా మునుపు కంటే ఈనాడు ముఖ్యమంత్రి హెచ్చు బలంగా వుండడమే. ఈ కారణంవల్లనే ప్రస్తుత మంత్రుల శాఖల్లోకూడా కొన్ని మార్పులు రావచ్చును. ఈ ఆరుమాసాల్లో ఆయామంత్రులు చూపిన సమర్థత, శ్రద్ధల నాధారంగా ఈమార్పులు జరగవచ్చును.






ఇది ఇలావుండగా కేంద్ర మంత్రివర్గంలోకూడా కొన్నిమార్పులు ఆంధ్రులకు సంబంధించి రావచ్చునని తెలుస్తున్నది. దామోదరం సంజీవయ్యగారు మళ్లీ ఇందిరాగాంధీ మంత్రివర్గంలో ప్రవేశించవచ్చునంటున్నారు. డాక్టర్ చెన్నారెడ్డి విషయంలో ఏమవుతుందో చెప్పలేకుండా వున్నారు, కేంద్రంలో మంత్రిఐనప్పటికీ, అధికాలం ఆయన హైదరాబాదులోనే గడుపుతూవుండడం అటు ఇందిరాగాంధీ, ఇటు బ్రహ్మానందరెడ్డి ఇరువురు గమనించక పోలేదు. ఇంతకాలం ఆయన హైదరాబాదులో గడుపుతూవుండడం రాజకీయ పరిస్థితుల్లో రకరకాల ఆలోచనలు రేకెత్తడానికి కారణభూతమైంది.

రాజకీయంగా చెన్నారెడ్డిఅంటే బ్రహ్మానందరెడ్డిగారు భయపడవలసిన అవసరం లేదు. రాష్ట్ర శాసనసభ కాంగ్రెస్‌పార్టీలో ఒకరో ఇద్దరోతప్ప ఆయన అనుయాయులంతా ఎప్పుడో ముఖ్యమంత్రి పంచన చేరారు.

—



ప్రపంచ కుబేరులకు ఆకాశ హర్మ్యాలు లెక్కలోని విషయంకాదు. మద్రాసు మౌంట్‌రోడ్డులో నిర్మాణమవుతున్న అమెరికా కాన్సల్ జనరల్ కార్యాలయ భవనం–మద్రాసు పాలిటెక్నిక్ విద్యార్థులు ఆ భూరి సౌధ నిర్మాణాన్ని తిలకించడాన్ని చిత్రంలో చూడవచ్చు.

### రాపూరు కాంగ్రెస్ అభ్యర్థిత్వం

## ఏ. సి. కడపటికోర్కె సంజీవరెడ్డి అభ్యర్థిత్వానికి సానుభూతిని కల్గిస్తుంది!

ఏ. సి. మరణించి పక్షంరోజులు కాలేదు; అప్పుడే రాపూరు నియోజకవర్గ అభ్యర్థిత్వంపై వూహాగానాలు ప్రారంభమయ్యాయి. రాజకీయాలలో ఇది అస్వాభావికమూకాదు, విడ్డూరమూ కాదు. కెన్నడీ శవసంస్కారానికి ముందే జాన్సన్ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారంచేశాడు; శాస్త్రి భౌతికకాయం తాష్కెంటులో వుండగనే నందా తాత్కాలిక ప్రధానిగా అధికారం స్వీకరించారు, మానవసహజమైన శోక విచారాలకు; రాజ్యాంగబద్ధమైన లాంఛనాలకు సంబంధంలేదు. అందువల్ల ఏ. సి. మృతివల్ల ఖాళీఅయిన రాపూరు స్థానానికి అభ్యర్థి ఎవరుఅని వూహాగానాలు జరగడం అనుచితమేమీకాదేమో!

గతపర్యాయం రాపూరుకు ఏ. సి. తో బాటు; బత్తేపాటి రామిరెడ్డి, వెంకటగిరి కుమారరాజాగారలు కాంగ్రెస్ అభ్యర్థిత్వానికు దరఖాస్తులుపెట్టారు. ఇందులో ఎదురుతిరిగి రామిరెడ్డి ఇప్పుడు అర్హత కోల్పోయారు. ఇక అడిగితే గిడిగితే ఒక్క కుమారరాజాగారుమాత్రమే వుంటాడు–పాతవాడుగా.

ఆంధ్రలో ఒక్క సంప్రదాయం వస్తున్నది. ఒక ప్రముఖుడు మరణిస్తే, ఆస్థానాన్ని వారివాలావారికే ఇవ్వడం జరుగుతున్నది. నీరుకొండ రామారావు



తిరుగా శాసనసభయోగం?

మొదలు మొన్న జలపాతివరకు ఈ సంప్రదాయమే అనుసరించబడింది. ఇప్పుడు మాత్రం ఆ సంప్రదాయానికి భిన్నంగా ఎందుకుండవలసివుంటుంది? అసం

—కొరవ 5 వ పేజీలో

